www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 23 ఆగస్టు 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



జగనన్న లే అవుట్‌లో కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని వెంకటేశ్వరపురం జగనన్న కాలనీలో 600 ఇళ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర సమీపంలోని వెంకటేశ్వరపురం జగనన్న లేఅవుట్ ను మున్సిపల్ కమిషనర్ వికాస్, హౌసింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా 600 ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని చెప్పారు. లేఅవుట్ లో అన్ని ఇళ్లకు విద్యుత్ కనెక్షన్, నీటి వసతి కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్ పిడి నాగరాజు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ సంపత్ కుమార్, విద్యుత్ శాఖ ఈఈ సోమశేఖర్, హౌసింగ్ డిఇ దయాకర్, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

జగనన్న లే అవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

విజయ్ సార్..ఎప్పుడొస్తారో..!

వైసిపి సమన్వయకర్త విజయసాయిరెడ్డి రాక కోసం ఆపార్టీలోని కొందరు నేతలు ఎదురుచూస్తున్నారు. 2024లకు సమయం ఆసన్నమవుతోన్న వేళ, నియోజకవర్గాల్లో పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలు చక్కదిద్దడానికి జిల్లావాసి విజయసాయిరెడ్డికి వైసిపి పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఇప్పటికే ముఖ్యమంత్రి, ఆపార్టీ ముఖ్యనేతలు సమన్వయం చేయడానికి అనేక ప్రయత్నాలు చేశారు. ఆ సమస్యలు పరిష్కారమయ్యేలా కనిపించడం లేదు. జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి కాకాణికి కలిసి విజయ్ సాయిరెడ్డి సర్దుబాటు చేస్తారని భావిస్తున్నారు.

వైసిపి విభేదాలు చక్కబెట్టేనా - ఆ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి నెల్లూరు జిల్లాలో నెలకొన్న విభేదాలను సర్దుబాటు చేయడానికి ఆపార్టీ అధిష్టానం ఎంపి విజయసాయిరెడ్డిని సమన్వయకర్తగా నియమించారు. ఇటీవల కాలంలో వైసిపిలో విభేదాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఆపార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పలుసార్లు నేతల మధ్య సయోధ్య కుదర్చడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. ప్రధానంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నెల్లూరు నగరం, కావలి, ఉదయగిరి, వెంకటగిరి, గూడూరు, నియోజవర్గాల నేతల మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమంటుంది. నెల్లూరు నగరంలో ఎంఎల్ఎ పి. అనిల్‌కుమార్‌యాదవ్‌కు వ్యతిరేకంగా వైసిపి నేతలు ఉన్నారు. ఆయన బాబాయ్ పి. రూప్‌కుమార్‌యాదవ్, నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, అనిల్‌కు మధ్య విభేదాలున్నాయి. పార్టీకి కట్టుబడి ఉన్నా అనిల్ ప్రవర్తనపై జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అనిల్, రూప్‌కుమార్‌ను కలపడానికి ఇప్పటికే అనేక ప్రయత్నాలు చేశారు.



గతంలో కావలికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఇద్దరి నేతల చేతులు కలిపి పనిచేయాలని కోరారు. షరా మామూలేనానే మిగిలింది. వెంకటగిరికి వచ్చిన ముఖ్యమంత్రి మళ్లీ ఇద్దరు నేతలకు సలహా ఇచ్చారు. వీరిద్దరు కలిసే పరిస్థితులు కనిపించడం లేదు. ఆనికెకుమార్‌యాదవ్ సొంత పార్టీనేతలతోపాటు, ప్రతిపక్ష పార్టీలను రా తేల్చుకుందాం అంటూ గొడవలకు దిగుతున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పలుమార్లు సమన్వయం చేయడానికి ప్రయత్నాలు చేసినా అందుకు అనిల్ ఒప్పుకున్నట్లు కనిపించలేదు. వీరిద్దరిని కలపడం సాధ్యంకాదని ఆపార్టీ అధిష్టానం భావిస్తోంది. గూడూరు నియోజకవర్గంలో ఎంఎల్ఎ వరప్రసాద్‌కు వ్యతిరేకంగా ఆపార్టీ నేతలంతా ఒక్కటిగా నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఎంఎల్ఎ మాకొద్దు అంటూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇక్కడ నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిని మార్చుతారని ప్రచారం సాగుతోంది. వెంకటగిరిలో గడపగడపకు అంటూ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తిరుగు తున్నా అక్కడ నుంచి కొందరు మెట్టుకూరు ధనుంజయరెడ్డితోపాటు మరో నేతల ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కావలి నియోజకవర్గం లోనూ ఎంఎల్ఏకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆపార్టీనేతలే సిద్ధమవుతున్నారు. కావలిలో సుకుమార్‌రెడ్డి పార్టీని వీడటంతోపాటు, కొందరు ముఖ్యనేతలు ఆయన పట్ల వ్యతిరేకంగా ఉన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబం, వారికి వ్యతిరేకంగా ఉన్న నేతలు సమన్వయం చేయడానికి అధిష్టానం తలపొస్తుగా మారుతుంది. సర్వేపల్లిలో ఆపార్టీ నేతల ప్రయత్నాలు చేస్తున్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఎంఎల్‌ఏలు బలంగా ఉండి, అంతా తామై వ్యవహరిస్తున్నారు.

విజయసాయిరెడ్డి ఎప్పుడొస్తారు..!

వైసిపి జిల్లా సమన్వయ కర్త ఎంపి, విజయసాయిరెడ్డి జిల్లాకు ఎప్పుడొస్తారా అని ఆపార్టీ నేతలు చూస్తున్నారు. జిల్లాకు రావాలి, ? వద్దా ? అనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆపార్టీ పెద్దలు జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు నేతల మధ్య విభేదాలు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడ నేతలను సమన్వయం చేయలేక మౌనం వహించినట్లు సమా చారం. అలాంటి విజయసాయిరెడ్డి ఏం చేస్తారు అనే ప్రశ్న వస్తుంది. ఇటీవల రావాల్సి ఉండగా, వాయిదా పడింది. త్వరలో జిల్లాకు రానున్నట్లు సమాచారం. ఎప్పుడు వస్తారు. ఏం చేస్తారని ఆపార్టీ నేతలు ఎదురుచూస్తున్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కమిషనర్

సమగ్ర ఓటరు జాబితాకు సహకరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు : సమగ్ర ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. స్థానిక కార్పొరేషన్‌లోని కమిషనర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా సవరణపై కమిషనర్ మంగళవారం సమావేశం నిర్వహించారు. సమీక్షలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కమిషనర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు టి.డి.పి నుంచి భువనేశ్వర ప్రసాద్, సుబహాన్ బాషా, సిపిఎం నుంచి కత్తి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ఎఐ.అర్.ఎం దేవి కుమార్, నిర్మలానంద బాబా, శ్రీనివాసులు, ధనుంజయరెడ్డి, దశయ్య ఉన్నారు.

ప్రచార జాతా పోస్టర్ ఆవిష్కరణ

నెల్లూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ చేపట్టిన బస్సుయాత్ర ప్రచార జాతా పోస్టర్లను స్థానిక బాలాజీనగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాయకులు ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ దేశాన్ని కాపాడండి.. రాష్ట్రాన్ని రక్షించండి అనే నినాదంతో తమ పార్టీ ఆగస్ట్ 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు ప్రచార జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతా 29న నెల్లూరు చేరుకుంటుందన్నారు. స్థానిక టౌన్ హాల్‌లో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడారు. సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, ఆంజనే యులు, సురేష్, నాగరాజు, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్ కె.మున్నా, ఆది నారాయణ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

నిరుద్యోగ సమస్యపై జాతీయ సదస్సు

జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు

డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ పరిష్కారం కోసం విజయవాడలో ఈనెల 25న జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయాలని నగర కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం నగరంలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. డివైఎఫ్ఐ నగర జిల్లా కార్యదర్శులు నరసింహ రమణ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగ శాతం పెరిగి పోయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ప్రతి ఏడాది క్రమం తప్పకుండా మెగా డిఎస్‌సి విడుదల చేస్తానని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని, స్థానిక పరిశ్రమలలో స్థానికులకే 70 శాతం ఉద్యోగాలు వచ్చేలా చేస్తానని, నిరుద్యోగులకు అనేక వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత మాట తప్పారన్నారు. రైల్వే శాఖలో లక్షలది ఉద్యోగాలు ఖాళీలుగా ఉన్నాయన్నారు. వాటిని భర్తీ చేస్తే అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, వాటిని భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు జగదీష్, మనీ, ఫయాజ్ ,రవి ,సుబ్బారాయుడు, కృష్ణ ,కుమార్ ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

జిజిహెచ్‌లో రోగులకు మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అన్ని విభాగాల్లో వైద్య సేవలను మెరుగుపర్చాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, వైద్యులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ హరి నారాయణన్ నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిహెచ్)ని సందర్శించి ఆసుపత్రి సూపరిం టెండెంట్, వైద్యులతో సమావేశమై జిజిహెచ్‌లో అందిస్తున్న వైద్య సేవలను, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, బ్లడ్ బ్యాంక్ పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, చికిత్స కోసం జిజిహెచ్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్య సేవలను అందించడంలో అలసత్వం వహించిన వైద్యులు, వైద్య సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాతా శిశు సంరక్షణకు ప్రత్యేక దష్టి సారించాలని వైద్యులను ఆదేశించారు. జిజిహెచ్ లో నిర్వహిస్తున్న రక్త నిధి కేంద్రాన్ని పటిష్టంగా నిర్వహించడంతో పాటు రోగులకు అవసరమైన రక్తాన్ని సకాలంలో రోగికి అందేలా ప్రణాళికాబద్ధంగా నిల్వలు ఉండేలా చూడాలని కలెక్టర్, ఆసుపత్రి సూపరిం టెండెంట్ ను ఆదేశించారు. అనంతరం రక్త నిధి కేంద్రాన్ని తనిఖీ చేశారు. తర్వాత కలెక్టర్ ప్రత్యేక నవజాత శిశు విభాగాన్ని సందర్శించి అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. జి జి హెచ్ సూపరింటిండెంట్ డాక్టర్. నరేంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జమున, జిజిహెచ్ అభివద్ధి సొసైటీ కమిటీ కో ఆర్డినేటర్ లక్ష్మి సునంద, వివిధ విభాగాల హెచ్ఓడిలు ఉన్నారు.

వైద్యాధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ఎన్‌సిసిలో కెఎన్‌ఆర్‌కు గుర్తింపు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నేదురుమల్లి బాలకష్ణారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎన్‌బికెఆర్) కళాశాల, విద్యానగర్‌లో 12 ఆగస్టు 2023 నుంచి 21 2023 వరకు 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్, క్యాంప్ కమాండెంట్ వినయ్ రామచంద్రన్ ఆధ్వర్యంలో నేవీ, ఆర్మీ సీనియర్ డివిజన్ జూనియర్ డివిజన్ కేడెట్ల సంయుక్త వార్షిక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అనంతపురం, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన నేవీ,ఆర్మీ ఎన్‌సిసి కేడెట్లు ఆరు వందల మంది పాల్గొన్నారు కళాశాలలు, ఉన్నత పాఠశాలల కేడెట్లకు నిర్వహించిన పలు పోటీలు నిర్వహించగా గన్ ఫైరింగ్ పోటీలో నెల్లూరు జిల్లా బి.వి.నగర్‌లోని కెఎన్.ఆర్. నగర పాలక ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న సాయిచరణ్ అను నేవీ కేడెట్ ప్రథమ స్థానంలో నిలిచి క్యాంప్ కమాండెంట్ వినయ్ రామచంద్రన్,ఎన్ సి సి ఉన్నతాధికారులు,కేడెట్ల ప్రశంసలు అందుకుంది. లెఫ్టినెంట్ కమాండర్ వినయ్ రామ చంద్రన్ సాయి చరిణిని అభినందిస్తూ సర్టిఫికెట్, మెడల్‌తో సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.విజయ్ ప్రకాష్ రావు, అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు, ఉపాధ్యాయులు సాయి చరణిని అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న కెఎన్‌ఆర్ హెచ్ఎం విజయ ప్రకాష్, గుండాల నరేంద్ర బాబు

ట్రై సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో పి.కష్ణారెడ్డి సహకారంతో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇద్దరి వికలాంగులకు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. రూరల్ నియోజ కవర్గంలో స్వర్ణభారత్ ట్రస్ట్ సహకారంతో, దాతల సహకారంతో సొంత నిధులతో ఇప్పటికే 665 మందికి ట్రై సైకిళ్లు, హ్యాండ్ స్టిక్స్, హియరింగ్ ఎయిడ్, తదితర పరికరాలు అందించడం జరిగిందని ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

రాజేష్‌ను కలిసిన మయూరి

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్‌ను ఉత్తర కంచిలో కందుకూరు టౌన్ మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ కంసాని మయూరి కలిశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, మహిళలను చైతన్యపరచాల్సిన అవసరముందని ఆమె పేర్కొన్నారు. అప్రజా స్వామిక పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే పేదల గొంతులను నొక్కేస్తుందన్నారు.

ఎంఎల్ఎ పిఎను విచారించాలి : టిఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి-కందుకూరు : ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ యువత ను మోసం చేసిన సంతనూతలపాడు శాసన సభ్యులు టిజెఆర్ సుధాకర్ బాబు పి ఏ బండారు సురేష్ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఇక్కడ మాట్లాడారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలం కొమ్మినేని వారి పాలెంకు చెందిన నిరుద్యోగ యువత కందుల పుల్లారావు, నాగబాము అశోక్, కందుల అనీల్ ల నుంకి రూ. 6.50 లక్షలు తీసుకుని ట్రిపుల్ ఐటిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం చేశారన్నారు. బాధితులు తమ ఉద్యోగాలు ఏవి అనిసురేష్ ను ఒత్తిడి చేయగా సాక్షాతూకలెక్టర్ సంతకం తో నకిలీ నియామక పత్రాలు వారికి ఇచ్చారంటే అతని వెనక ఎవరు ఉన్నారో పోలీసులు, ప్రభుత్వ యంత్రాగం సమగ్ర విచారణ చేపట్టాలని బెజవాడ ప్రసాద్ డిమాండ్ చేవారు.

వెంకయ్యస్వామి ఆలయంలో కలెక్టర్ పూజలు

ప్రజాశక్తి -వెంకటాచలం : ఆరాధన ఉత్సవాల్లో యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం వెంకటాచలం మండలంలోని గొలగమూడి వెంకయ్య స్వామి ఆలయాన్ని కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ఈవో బాలసుబ్రమణ్యం కలెక్టర్‌ను సత్కరించారు. అనంతరం ఆలయ పరిసరాలను, అన్నదాన సత్రాన్ని పరిశీలించారు. ఆరాధన ఉత్సవాల్లో భక్తులకు కల్పిస్తున్న వసతులపై ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాల సుబ్రహ్మణ్యంను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 24న రథోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీసు, రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్షించారు. ఆయన వెంట ఆర్డిఒ మలోల, తహశీల్దార్ కష్ణ, డిఎస్ఒ వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఎంఇఒ 'నూకతోటి'కి నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : అంబేద్కరిస్టు, సాహిత్య కారుడు, సామాజిక వేత్త, విద్యావంతుడైన నూకతోటి ప్రసాద్ మృతి బహుజన సమాజానికి తీరనిలోటని ప్రజా సంఘాల నేతలు పేర్కొన్నారు. కందుకూరు ఎంఇఒగా పనిచేస్తున్న ప్రసాద్ గతకొంత కాలంగా అనార్యోంతో బాద పడుతూ కందుకూరు బృదా వనంలో మంగళవారం మృతి చెందారు. ఆయన భౌతిక ఖాయానికి పలువురు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మతి దళిత బహుజన దక్పథం కలిగి, అంబేద్కర్ భావజాలంతో సమాజ మార్పు కోసం కషి చేస్తున్న వారికి తీవ్ర ఆవేదన మిగులుస్తుంని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. తాను పని చేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి తగిన సూచనలు ఇస్తూ వారి పురోభివద్ధికి తోడ్పడిన గొప్ప ఉపాధ్యాయుడు నూకతోటి ప్రసాద్ అని కొని యాడారు. నూకతోటి ప్రసాద్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించినవారిలో జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్, సామాజిక వేత్త బి.వెంకటేశ్వర్లు(బి వి) ధర్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షుడు గాండ్లహరిప్రసాద్, న్యాయవాది పోకూరి కోటయ్య, టీచర్ హరిబాబు ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎంఇఒ ప్రసాద్ మృతదేహనికి నివాళలర్పిస్తున్న దృశ్యం ఇన్‌సెట్లో ప్రసాద్ (ఫైల్)

విద్యార్థినికి అభినందనలు

నెల్లూరు : జనహిత వాత్సల్య అనాధ చిన్నారుల, వద్దుల ఆశ్రమంలో పెరిగి ఐఐటి భువనేశ్వర్‌లో ఇంజనీరింగ్ సీటు సాధించిన సాయి అనే విద్యార్థిని ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి సాంబశివరావు గారి నేతత్వంలో ఎపిజిఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజెర్ల సుధాకర్ రావు, మానవ సేవయే మాధవ సేవ టీం నిర్వాహకులు అరవ పరిమళ అభినందించారు. ప్రతిష్టాత్మకంగా ఐఐటి భువనేశ్వర్లో ఇంజనీరింగ్ సాధించడం చాలా గొప్ప విషయమని, వాత్సల్య యాజమాన్యం ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.వి. సాంబశివరావు, అధ్యాపకులు సిబ్బంది సేవలు అభినందనీయమని,ఇది మిగతా విద్యార్థులకు ఇది ఒక ప్రేరణ అన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి : మానుగుంట

ప్రజాశక్తి - లింగసముద్రం : ఆక్రమ ణలకు గురౌతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని ఎంఎల్ఎ మాను గుంట మహీధర్‌రెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాల ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు .అర్జీలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ మీరావలికి సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆక్రమణలు జరిగాయని, వాటిని విచారించి చర్యలు తీసుకోవాలని చెప్పారు. చీమలపెంటలో సర్వే 92/2లోని ఎ 5.66 సెంట్లు ఆన్‌లైన్ చేశారని, మొత్తం విస్తీర్ణంలో ఆర్అండ్‌బి రోడ్డును కూడా ఆన్‌లైన్ చేశారన్నారు. రోడ్డును ఆన్‌లైన్ చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాల న్నారు. తిమ్మారెడ్డి పాలెంలో మాల్యాద్రి లక్ష్మినరసింహ స్వామి భూములను ఆక్రమణలను త్వరలోనే తొలగిస్తారని ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి చెప్పారు. ఆక్రమణదారులకు ఒక నోటీసు ఇచ్చి 14 రోజులు తర్వాత వారి నుంచి వచ్చే సమాధానాన్ని బట్టి తొలగింపులు ఉంటాయని వివరించారు. తిమ్మారెడ్డిపాలెం నుంచి యర్రారెడ్డిపాలెం మీదగా అయ్యవారిపల్లె వరకు 7. 77 కోట్లతో మంజూరు అయిన రోడ్డుకు టెండర్ పిలిచినట్లు తెలిపారు. తహశీల్దార్ మీరావలి, ఎంపిడిఒ శేషుబాబు, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి,సర్పంచ్‌లు,ఎంపిటిసి దగ్గు వెంకటేశ్వర్లు, సర్పంచ్ రాఘవులు, వైసిపి నాయకులు వంకా యలపాటి వెంకటేశ్వర్లు, క్రిష్ణారెడ్డి,వెన్నపూస బ్రహ్మారెడ్డి,నాగేశ్వరరావు ఉన్నారు.

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

పాఠశాలలో సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగస ముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమ స్యలను పరిష్కరించాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, ఉపాధ్యాయులు ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డిని కోరారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యలయంలో ఆయను కలిసిన వారు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని, డైనింగ్ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, విద్యార్థులు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్వో ప్లాంట్ మంజూ రుకు, మిగిలిపోయిన ప్రహరి గోడ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు.

ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి అర్జీ అందజేస్తున్న హెచ్.ఎం, ఉపాధ్యాయులు

పాఠశాలలో సమస్యలను పరిష్కరించండి

వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాల యంలోని హాస్టల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పగిడిపోగు కిరణ్ కిషోర్ డిమాండ్ చేవారు. వి ఎస్ యు హాస్టల్ వార్డెన్ అల్లం ఉదయ్ కుమార్ కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లా డుతూ వి.ఎస్.యు విశ్వవిద్యాల యంలోని వసతి గహాలలో ఉన్న విద్యార్థుల కు నిర్వహణ చార్జీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. హాస్టల్ విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

చింతలపాలెంలో తాగునీటి సమస్య

కసుమూరు పంచాయతీ చింతలపాలెంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కారించాలని టిడిపి నాయకులు కోరారు. కసుమూరు పంచాయతీ చింతలపాలెంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సచివాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి ముషిధర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎన్ వెంకట్రాది,గ్రామస్తులు గుంటి పెంచలయ్య, తాటిపర్తి రామయ్య ఉన్నారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : మెగాస్టార్ చిరంజీవి 68వ జన్మదిన వేడుకలు మంగళవారం కోవూరు రోడ్డులో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలలో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. పిల్లలకు అన్నదానంతోపాటు సరుకులు పంపిణీ చేశారు. సీనియర్ ఫ్యాన్ కె. రమేష్ , పట్టణ చిరంజీవి యువత అధ్యక్షులు దండే రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. స్థానిక యువరాజ్ థియేటర్‌లో అభిమానుల సమ క్షంలో చిరంజీవి బర్త్ డే కేక్ కట్ చేశారు. బాణసంచా కాల్చి, ప్రేక్షకులకు స్వీటు, హాటు పంచి పెట్టారు. కె. హరిబాబు, బుడ్డు, పంది వంశి, సాకిరి సాయి చందునాయుడు , దారం మహేంద్ర , సాయికళ్యాణ్, నవీన్,మనీ సాయిరాం ,మనోజ్ ,మేఘనాథ్ ఉన్నారు.

గుడ్లూరు : మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పుర స్కరించుకుని గుడ్లూరు మండల జనసేన , కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారచు. గుడ్లూరు గ్రామంలోని దేవాలయంలో మెగాస్టార్ చిరంజీవి పేరుతో పూజలు నిర్వహించారు. మూలగిరి శ్రీనివాస్ మాట్లాడారు. జనసైనికులు, మెగా అభిమానులు అన్నంగి చలపతి అనిమిశెట్టి మాధవ రావు, ఆలా శివ ఇన్నమూరి సుధాకర్ కంఠా హజరత్తయ్య రామిశెట్టి సుబ్బారావు టీకనం నాగరాజు మాల కొండయ్య నారాయణ రామిశెట్టి మహీంద్ర ఏసుబాబు పాటి మహేష్ ఉన్నారు.



కందుకూరులో..

టిడిపి కార్యకర్త అరెస్టు

నెల్లూరు : కోటమిట్ట ప్రాంతంలో ఓటర్ వెరిఫికేషన్ చేస్తున్న ఒ మహిళా టిడిపి బిఎల్ఎను చిన్నబజారు పోలీసులు మంగళవారం అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పార్టీ నాయకులతో కలిసి పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. తమ పార్టీకి చెందిన మహిళా బిఎల్ఎను అకారణంగా ఎందుకు అరెస్టు చేశారని, కేసు ఎవరు పెట్టారో చెప్పాలని చిన్నబజారు పోలీసు స్టేషన్ సిఐ అశోక్‌కుమార్‌ను ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో పోలీసులు ఓవర్ యాక్షన్ చేస్తున్నార న్నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటంరెడ్డి మాట్లాడుతున్న సమయంలో ఆయన పట్ల సిఐ దురుసుగా ప్రవర్తించాడు. దీంతో కార్యకర్తలు ఒకసారిగా సిఐ తీరు పై మండిపడ్డారు.. మరో ఆరు నెలల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని.. చట్టం ప్రకారం నడుకోని వారి తాట తీస్తామంటూ కోటంరెడ్డి హెచ్చరించారు. జాఫర్ షరీఫ్, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, కువ్వరపు బాలాజీ, జహీర్, ప్రశాంత్ ,ఇక్బాల్ జాఫర్, సుధాకర్ రాజు ఉన్నారు.

ఇండోర్ స్టేడియంలో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ మండలం మొగళ్లపాలెంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఇండోర్ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండోర్ స్టేడియాన్ని అన్ని వసతులతో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. క్రీడాకారులకు అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. సెట్నాల్ సీఈవో నాగరాజు కుమారి, ఆర్డిఒ మలోల, చీఫ్ కోచ్ యతిరాజ్ తదితరులు ఉన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి

'ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జెసి' జిల్లా కార్యదర్శి వెంకట కృష్ణమూర్తి

ప్రజాశక్తి -నెల్లూరు : సమాజంలో మానవ హక్కులు, యువజన, బాల కార్మికులు, మహిళల హక్కుల కోసమై పోరాడతానని తెలిపారు. నెల్లూరు జిల్లా ఎన్‌హెచ్ఆర్ఎస్‌జెసి సెక్రటరీగా దోరడ్ల వెంకట కష్ణమూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంలో ఆయన నెల్లూరు నగరంలోని డిఆర్ ఉత్తమ హోటల్లో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొరడ్ల వెంకట కష్ణమూర్తి మాట్లాడుతూ తనను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ నెల్లూరు జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈ నియామక వ్యవధి ఏడాది పాటు ఉంటుందన్నారు. సమాజంలో యువజన, బాల కార్మికులు, మహిళల హక్కుల కోసమై పోరాడతానని తెలిపారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ దృష్టికి ఎవరైన సమస్యలను తెలియజేయవచ్చునని తెలిపారు. సమస్యల పరిష్కారానికి తాము ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర సెక్రటరీ సుంకర మల్లికార్జున్, లలితరామ్, శ్రీనివాసరావు ఉన్నారు.

మాట్లాడుతున్న వెంకట కృష్ణమూర్తి

వైభవంగా పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : మండలంలోని వరిగొండలోని మెట్ట మీద ఉన్న పోలేరమ్మ జాతర వేడుక లు ఈ నెల 20వ తేదీ నుంచి వైభవం గా జరుగుతున్నాయి. మాజీ వ్యవస్థాపక ధర్మక ర్త తిరుమూరు సుధాకర్ రెడ్డి కుమారులు ఉద య్ కిరణ్ రెడ్డి, సంజయ్ కిరణ్ రెడ్డిల ఆధ్వర్యంలో , స్థానిక వైసిపి నాయకులు గూడూరు విష్ణు మోహన్ రెడ్డి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ వేడుకలకు పరిసర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. ఈ మహోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, పులంగి సేవలు అత్యంత ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఉభయకర్త గూడూరు వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారిని డ్రై ఫ్రూట్స్ తో ఘనం గా అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అన్నదానం చేశారు. మహోత్సవాలకు హాజరైన ప్రజలకు గ్రామస్తులు, విష్ణుమోహ న్ రెడ్డి అన్ని వసతులు కల్పించారు. ఆలయ అ ర్చకులు ప్రత్యేక పూజలు చేసి ప్రజలకు తీర్థ ప్ర సాదాలు అందజేశారు.



నిమ్మతోటల సస్యరక్షణపై శిక్షణ

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు పట్టణంలోని నిమ్మ మార్కెట్ యార్డ్‌లో మంగళవారం నిమ్మ తోటల సస్యరక్షణ పై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఐఒ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ నిమ్మ తోటల చీడ పీడల నివారణ, నిమ్మ తోటల్లో డ్రిప్ ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. నిమ్మ తోటలకు వచ్చే తెగుళ్లను ఎప్పటికప్పుడు గమనించి వాటికి సంబంధించిన మందులను పిచికారి చేయాలన్నారు. డ్రిప్పు ఎరువుల యాజమాన్యం గురించి ప్రతి నిమ్మ రైతు తెలుసుకోవాలన్నారు. డిహెచ్ఓ సుబ్బారెడ్డి, పొదలకూరు ఉద్యాన శాఖ హెచ్ ఓ ఈటెల ఆనంద్, సైంటిస్టులు శ్రీనివాసరెడ్డి, మధుమతి, పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, మండల వైఎస్ఆర్ పార్టీ మండలం కన్వీనర్ పి. రమణారెడ్డి లు పాల్గొని నిమ్మ పంటలకు వచ్చే చీడ పీడలు, వాటి నివారణ గురించి మాట్లాడారు.

మాట్లాడుతున్న బి శ్రీనివాసులు

విద్యుత్ కోతలతో ఇబ్బందులు

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలో ఎడాపెడా విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వ హయాంలో నిరంతరం విద్యుత్ ఉండేదన్నారు. వ్యవసాయ రంగానికి నాణ్యమైన కరెంటు రైతులకు పగటిపూట ఉచితంగా 9గంటలు ఇచ్చేవారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కరెంటు వస్తే విచిత్రంగా చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోషే ఆరోపించారు. సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

మహిళల అభివృద్ధే సిఎం ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాను అందజేస్తున్న సంక్షేమ పథకాలతో మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వైఎస్ఆర్ క్రాంతి పథం సంఘమిత్ర కార్యాలయంలో పొదుపు మహిళలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి పొదుపు మహిళలు అధికారులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. 98 శాతం సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదు నేరుగా మహిళల ఖాతాల్లోనే జమ అయిందని, దానిద్వారా వారు వ్యాపారాభివృద్ధి చేసుకుంటూ కుటుంబాలను అభివృద్ధిలో తీసుకొస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ క్రాంతి పథంలో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం 23 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడంపై హర్షంవ్యక్తంచేస్తూ ఉద్యోగులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వారందరితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిశేషయ్య, డాక్టర్ ప్రణీత్, కొండా వెంకటేశ్వర్లు, ముజ్జు, వెలుగు ఎపి ఎం వెంకటేశ్వర్లు, ఎపిఎం వెంకయ్య, బట్టేపాడు సొసైటీ చైర్మన్ బొమ్మిరెడ్డి వివేకమార్ రెడ్డి, మెప్మా సిఎంఒ ఉంకయ్య, మెప్మా సిఒ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు పంటకు అనుమతి

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డు ఎపిలో 2022-23 పంట కాలమునకు పొగాకు బోర్డు అనుమతించిన 142 మిలియన్ కేజీలు పొగాకును అనుమతి ఇవ్వగా, ఈ ఏడాది 2023- 24 పంటకాలానికి ఎస్ఎల్ఎస్ దక్షిణ తేలిక నేలల్లో 48.33 మిలియన్ కేజీలు పొగాకు పండించడానికి బోర్డు అనుమతి ఇచ్చిందని వేలం నిర్వాహణ అధికారి జి.రాజశేఖర్ తెలియజేశారు. ఒక్కో పొగాకు బ్యారెన్‌కు విస్తీర్ణం 2.90 హెక్టార్లు కాగా అనుమతించిన పంట పరిమాణం 3650 కిలోలు అని తెలిపారు. అలాగే బ్యారెన్ రిజిస్ట్రేషన్లు రెన్యూవల్ సెప్టెంబర్ 6 నుండి ప్రారంభమవుతాయన్నారు.

'ఉపాధి' సామాజిక తనిఖీపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహించడానికి, ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నారాయణ పాల్గొని మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ విడత సామాజిక తనిఖీకి సంబంధించి రికార్డు లను కార్యాలయంలో అందజేశారన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ మస్తాన్ ఖాన్, సామాజిక తనిఖీ ఎస్ఆర్‌పి గోవర్దన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

బిసి హాస్టల్లో తనిఖీలు

ప్రజాశక్తి-కావలి : కావలిలోని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి వెంకటయ్య మంగళవారం సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న రాత్రి భోజనం పరిశీలించారు. పిల్లలతో మాట్లాడారు.

ఎస్ఐకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నూతన బాధ్యతలు చేపట్టిన పి.ఆదిలక్ష్మికి మంగళవారం గోపవ్వపాలెం సర్పంచ్ గండు వెంకారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాను అందజేశారు. తమ పంచాయతీ పరిధిలోని విషయాలను ఆమెకు క్షుణ్ణంగా వివరించారు. గోపవ్వపాలెం నాయకులు గండు రఘురామిరెడ్డి, ఎదురురి మాల్యాద్రి రెడ్డి, కొమరగిరి వేణు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండల పంచాయతీ కార్యదర్శులతో జిల్లా పంచాయతీ కార్యాలయ రిసోర్స్ పర్సన్ సిహెచ్ మమత మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. గ్రీన్ గార్డులకు, సచివాలయ పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు చెల్లించే విషయంపై నిబంధనలు తెలియ జేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె.రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని యర్రబల్లిపల్లె గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవ ఆలయానికి రూ.50వేలు, వరికుంటపాడులోని అంకాలమ్మ ఆలయానికి రూ.50వేల విరాళాలను ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుద్దుకూరి రమేష్ నాయుడు, విరాళాలను మంగళవారం ప్రకటించారు. అసంపూర్తిగా ఉన్నా ఆలయాల కొసం తన వంతు ఆర్థికసాయం చేశానని తెలిపారు.

నూతన పెన్షన్ దరఖాస్తులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : సచివాలయంలో జరిగే నూతన పెన్షన్ దరఖాస్తుల పరిశీలనకు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు సహకరించాలని ఎంపిడిఒ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సమద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల సూచనల మేరకు ఎంపిడిఒ ఆదేశాలతో బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం శకునాలపల్లి సచివాలయంలో నూతన పెన్షన్ మంజూరైన లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలన జరుగుతుందన్నారు. అందరూ అసిస్టెంట్లు జతచేసిన ఫార్మెట్లో పేర్లు టైప్ చేసుకొని ఆయా పంచాయతీ సెక్రటరీల సంతకాలతో వెరిఫికేషన్ కోసం హాజరవ్వాలన్నారు.

వైసిపి మండల కన్వీనర్‌గా రవీంద్ర

ప్రజాశక్తి-కొండాపురం : వైసిపి కొండాపురం మండల చేసినట్లు ఆ పార్టీ ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రకటించినట్లు నూతన కన్వీనర్ చిమ్మిరి రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అందరిని కలుపుకుంటూ పోతానన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు అందరూ కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో మళ్లీ వైసిపి జెండా ఎగిరేలా చూస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆ విధంగా అందరిని కలుపుకొనిపోయి వైసిపి గెలుపునకు కృషి చేస్తానన్నారు. ఈ బాధ్యత ఇచ్చిన రాజగోపాల్ రెడ్డికి, వైసిపి పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

పాల ఉత్పత్తిని పెంచాలి

ప్రజాశక్తి-కోవూరు : మండల కేంద్రంలోని పెయ్యదూడల ఉత్పత్తి పథకంలో భాగంగా లింగ నిర్ధారణ వీర్యం ద్వారా చూడి పశువులు ప్రదర్శన, గర్భకోశా వ్యాధులు ఉచిత చికిత్స శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడి డాక్టర్ టి.సోమయ్య మాట్లాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, పశు సంవర్ధక శాఖ సహాయకులు గోపాల్ మిత్రలు, పశు వైద్య సిబ్బంది, రైతులున్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని రామాపురం గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలోని 50 మంది గిరిజన విద్యార్థులకు బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన సహారా ఎడ్యుకేవల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్లేట్లు, నీళ్ల బాటిళ్లు, నోట్సులు పంపిణీ చేశారు. వీటిని ఎంఇఒ-2 ఎన్.అంకయ్య మంగళవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎస్‌కె గౌస్ బాషా మాట్లాడుతూ సహార ఎడ్యుకేషనల్ సొసైటీ వారు తమవంతుగా పేద విద్యార్థులకు సాయపడడం అభినందనీయమని కొనియాడారు. ఆ సొసైటీ అధ్యక్షుడు ఎస్‌కె ఎజ్దానీబాషా కార్యక్రమానికి సహాయ, సహకారాలందించిన శీనయ్య, నవీన్, నరసయ్యలను అభినందించారు. కార్యక్రమంలో పేరంట్స్ కమిటీ సభ్యులు పఠాన్ రంతుల్లా, ఉపాధ్యాయులు సి.మాధవి, రేచల్ సుహాసిని, సిఆర్‌లున్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-కొడవలూరు : సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని డిఆర్‌డిఎ పీడీ కే.సాంబశివారెడ్డి సూచించారు. మండలంలోని నార్తు రాజుపాలెం 1,2, కమ్మపాలెం, రేగడిచెలిక సచివాలయాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి. పరిశీలించారు. ఈ సందర్భంగా రేగడిచెలిక సచివాలయంలో పీడీ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల హాజరు పలుచగా ఉండడం పట్ల మండి పడ్డారు. గ్రామ స్థాయిలో పరిపాలనకు అద్దం పట్టే సచివాలయాల్లో ప్రతీ ఉద్యోగి అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి .జాలయ్య, విఆర్ఒ వెంకయ్య, సచివాలయ ఉద్యోగులన్నారు.

భారీ మెజార్టీతో గెలుస్తాం..

ప్రజాశక్తి-కొడవలూరు : కోవూరు నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేసిన అభివృద్ధే తన విజయానికి తోడ్పాటు అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండాలమ్మపాలెంలో కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఐదవ రోజు ప్రతి అడుగు ప్రజలకోసం పాదయాత్ర నిర్వహించారు. దినేష్ రెడ్డికి మండల అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ శ్రీదివ్య, ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, చెముకుల కృష్ణ చైతన్య, ఇంతా మల్లారెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, చెక్క మదన్, నాశనం ప్రసాద్, భూలోకం విజయకుమార్, మాగుంట సతీష్‌రెడ్డి, కేతు వెంకటరమణారెడ్డి, చెముకుల వెంకయ్య, తదితరులున్నారు.

నవరత్నాల ఘనత సిఎం జగన్‌దే..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా ప్రతి ఒక్కరి కష్టాన్ని తెలుసుకొని, అధికారంలోకి రాగానే నవరత్నాల పేరుతో అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులోని ఎంఎల్ఎ మేకపాటి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో వైసిపి నాయకుల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల పాలనలో రూ.105 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద అందజేస్తున్నారన్నారు. ప్రతి గ్రామానికి ఎంత అభివృద్ధి సంక్షేమం అందచేసిన పూర్తి వివరాలు ఉన్నాయని తెలిపారు. విద్యావ్యవస్థకు పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రూ.16వేల కోట్లతో రాష్ట్రంలో పాఠశాలలు అభివృద్ధి చేశారని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయన్నారు. అమ్మఒడి పథకం ద్వారా నాలుగేళ్లుగా విద్యావ్యవస్థలో ఎంతో మార్పు జరిగిందని, అందరికీ విద్య అందించడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు మారుతుందని జగనన్న నమ్మారన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా ప్రతి ఒక్కరి కష్టాన్ని తెలుసుకుని అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాల పేరుతో అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు చేస్తున్న పాదయాత్ర తమను అధికారంలోకి తీసుకురావాలని చెబుతున్నారే తప్ప ప్రజలకు అందచేయనున్న సంక్షేమాన్ని గురించి వివరించడం లేదన్నారు. వారు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సైతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలేనని అన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీ అధికారంలో ఉండగా ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చక పోవడంతోనే ప్రజలు మీరు ఇప్పుడు చెబుతున్నారని మాటలు విశ్వసించడం లేదని తెలిపారు. ఎక్కడా గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గం లోని 93 సచివాలయాల్లో 73 సచివాలయాల్లో పర్యటించారని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారన్నారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా విదేశాలు, వివిధ రాష్ట్రాల్లో ఉన్న మన ప్రాంత ప్రజలందరినీ ఒకే తాటిపైకి తీసుకొచ్చి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఇప్పటికే ఎడిఎఫ్ ద్వారా ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్ నిర్మాణంతో పాటు డిజిటల్ లైబ్రరీ, శ్మశానవాటికలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఇంకా మరెన్నో అభివృద్ధి పనులు చేసేందుకు సమాయత్తమవుతున్నారన్నారు. ఇలా అందరి సంక్షేమం కోసం ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డిని మరోమారు గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో జోయల్ చిరుమళ్ల సర్పంచ్ బొల్లాగ వెంకటేశ్వర్లు, బట్టేపాడు పిఎసిఎస్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, నాయకులు ముక్కమళ్ల రఘురామిరెడ్డి, చండ్ర హజరత్ నాయుడు, తోటేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'కావలి'ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

- పసుపులేటి సుధాకర్

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న పసుపులేటి సుధాకర్

తాను పుట్టిన గడ్డ కావలి నియోజకవర్గాన్ని దేశంలో ఎక్కడా లేనంతగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, మరో సింగపూర్ లాగా చేస్తానని పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని "పి.ఎస్.ఆర్. ట్రస్ట్ భవనం"లో విలేకరుల సమావేశం నిర్వహించారు. తాను కావలి నియోజకవర్గం లోని ఒక మారుమూల గ్రామంలో పుట్టానని, ఎన్నో కష్టాలు పడి, బతుకుదెరువు కోసం పక్క రాష్ట్రాల కు వెళ్లి బాగా సంపాదించానని తెలిపారు. సొంత ఖర్చుతో తన ప్రాంత ప్రజలకు సేవచేస్తానని తెలిపారు. సేవ స్వచ్ఛందంగా చేస్తుంటే పోలీసులు, ప్రభుత్వ అధికారులు తనను అడ్డుకుంటున్నారని, అందుకే రాజకీయం అవసరమని భావించి ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నానన్నారు. టిడిపిలో చంద్రబాబు నాయుడును కలిశారు కదా.. ఎప్పుడా భరోసా లభించిందా.. అన్న ప్రశ్నకు స్పందిస్తూ, తాను ఒక పారిశ్రామిక వేత్తగా అమిత్‌షాను, చంద్రబాబు నాయుడును, పవన్ కళ్యాణ్‌లను కలవడం మామూలే అని అన్నారు. అలా అని, వాళ్ల రాజకీయాల్లో ఇప్పటికే లేనన్నారు. నరసరావుపేట ఎంపీగా పోటీ చేయమని టిడిపి నాయకులు ఆఫర్ వచ్చిందని, నిజమేనా.. అని అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ తాను కేవలం కావలి నియోజకవర్గం నుండి మాత్రమే పోటీ చేయాలనుకుంటున్నానని తెలిపారు. అందు చేతనే రాజకీయ పార్టీ టికెట్ లేకపోయినా ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేసి, ప్రజల ఆశీస్సులతో తప్పక ఎం.ఎల్.ఎ.గా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కావలి నియోజకవర్గంలో పల్లె సీమల్లో 77ఏళ్ల కింద ఎలా ఉండేవో ఇప్పటికీ, కొన్ని గ్రామాల్లో కొన్ని సిమెంట్ రోడ్డు తప్ప అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అందుకే 3రోజుల నుండి నియోజకవర్గం లోని సీతారామపురం, నందేమ్మపురం, మూలం పేట, చెన్నాయ పాలెం, పట్టపుపాలెంలో "పల్లె పల్లెకు మన పసుపులేటి" కార్యక్రమం కింద ప్రజలను కలిశానన్నారు. రైతులు వేసిన వేరుశనగపంట దెబ్బతిన్నదని తెలిపారన్నారు. ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ యాత్ర తిరిగి 27వ తేదీ నుండి ప్రారంభిస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించుకున్నానని, తనను నియోజక వర్గ ప్రజలు ఆదరించాలని పసుపులేటి సుధాకర్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌కె ఖాజావలీ దేహసమర్పణ

ప్రజాశక్తి-నెల్లూరు

షేక్ ఖాజావల్లి దేహసమర్పణ చేశారు. వివరాలలోకేసి.. సన్న కారు రైతు కుటుంబంలో అనుమసముద్రం పేట మండలం, గుడిపాడులో జన్మించారు. 5వతరగతి వరకు చదివారు. వ్యవసాయం చేస్తూ బేల్దారి పని చేశారు. వారు వామపక్ష రాజకీయ భావాలతో ప్రభావితులైనారు. సమాజ వాద రాజకీయ సంస్థ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) లో స్వచ్ఛంద కార్యకర్తగా వారి జీవిత ప్రయాణం గడిపింది. ఆత్మకూరు కేంద్రంగా రాజకీయ కార్యకలాపాలలో పనిచేస్తూ ఉండేవారు. కొంతకాలం తిరుపతిలో ఉండి పని చేసేవారు. తిరిగి గుడిపాడు చేరి ఆత్మకూరులో పనిచేస్తూ వద్దాప్యంలో ఆత్మకూరులో కుమార్తె వద్ద ఉంటూ ఆక్యత కార్యకలాపాలలో పూర్తి కాలం కార్యకర్తగా వేతనం తీసుకోకుండా పనిచేసేవారు. ఈ క్రమంలో 2011 జూన్ 25న పినాకిని దేహ సమర్పకుల సంస్థలో పెద్ద కుమారుడు షేక్ ఖాజా రసూల్ తమ్ముడు షేక్ సన్నేసాహెబ్ సాక్ష్యంగా 73వ ఏట సభ్యులుగా చేరారు. తాను మరణించాక తన దేహ సమర్పణ కోరికని అమలు చేయాలని తోటి వారికి చెప్పండి వారంట. పినాకినిలో వారు చేరిన 12 సంవత్సరముల తర్వాత 4 రోజులు జ్వరంతో ఉండి ఈనెల 19 రాత్రి కుమార్తె 85 ఏటా మరణించారు. సంబంధించిన రాజకీయ సంస్థ వెంటనే ఆ సంగతిని వినాయకునికి అందించింది. ఆ రాత్రి మెడికవర్ నేత్ర వైద్యశాల నేత్ర వైద్యరంగం సహాయకులు కానుల వేణు కంటి భాగం తొలగించారు. తండ్రి కోర్కె నుండి అందుకుని చూపునిచ్చే భాగాన్ని సేకరించారు. మెడికవర్ సంస్థ వారి కుమార్తె ప్రశంస పత్రాన్ని అందించింది. సంతాప సభలో ఖాజావలీ శ్రద్ధాంజలి ఘటించింది. వారి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు ఖాజావలీ సహాయ కార్యకర్తలకు ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. తండ్రి దేహాన్ని నారాయణ వైద్య కళాశాలకు అమూల్య కానుకగా సమర్పించారు. కార్యక్రమంలో మెడికవర్ నేత్ర వైద్యశాల నుంచి జివిటిఆర్ సురేష్, లక్ష్మీపతి, సహాయ కార్యకర్తలు తోడ్పడ్డారు.

ఆరోగ్య శిబిరంలో 'కాకర్ల' పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి



ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్యులు ప్రజలకు అందిస్తున్న సేవలు నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల చారిట బుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ పరిశీలించారు. శనివారం వింజమూరు మండలం కేంద్రంలోని గణపం బాలకృష్ణారెడ్డి గిరిజన కాలనీ-2లో రామాలయం వద్ద అనారోగ్య సమస్యలున్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి 120 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం ద్వారా గ్రామంలో ప్రజలకు వైద్య శిబిరంలో వైద్యులు అందిస్తున్న సేవలను ఆయన పరిశీలించారు. ముందుగా వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను వారిని అడిగి తెలుసుకొన్నారు. గ్రామస్తులతో సమావేశమై గ్రామంలోని సమస్యలపై చర్చించారు. గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 119వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 580 మంది తమ ఆకలిని తీర్చుకొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రతి కుటుంబానికి సిఎం జగన్ అండ

సంక్షేమపథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన సంక్షేమ పాలనతో ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మండల రిసోర్స్ సెంటర్ సచివాలయం పరిధిలో 15, 16, 18 వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రతి గడప గడప వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించి వారి కరపత్రాలను అందజేశారు. ప్రతి గడపలో సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులకు ఆయా పథకాలు ద్వారా ఎంత ప్రయోజనం అందిందో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని చివర సచివాలయమైన మండల రిసోర్స్ సెంటర్ సచివాలయం పరిధిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ న్యూట్ మున్సిపల్ పరిధిలో ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమ పథకాలను వివరించామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమిషనర్ బి.గంగాప్రసాద్ రావు, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద రెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, నోటి వినయ్ కుమార్ రెడ్డి, రహీం, ముజ్జు సయ్యద్ జమీర్ పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల డబ్బులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మండలంలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు కేంద్ర ప్రభుత్వం కూలి డబ్బులను వెంటనే విడుదల చేయాలని మంగళవారం సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఒకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ గత రెండు నెలల నుండి ఉపాధి పని చేసిన కూలీలకు డబ్బులు మంజూరు చేయలేదని అనేకమంది పేదవారు ఉపాధి హామీ పనులతోనే కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఇంతవరకు పనిచేసిన కూలీల డబ్బులు విడుదల చేయకుండా పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ పథకం వల్ల అనేకమందికి జీవనోపాధి దొరికిందని, అనేక పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం వచ్చిందని, ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కూలీలలో ఈ పథకంపై తప్పుడు భావన కలిగించి పథకాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని విమర్శించారు. సిపిఎం నాయకులు నాగులూరు వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుకూర్, సమద్, ఖాదర్ వలీ, రసూల్, ఇస్మాయిల్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

కావలి కాలువ వద్ద రైతుల అందోళన

ప్రజాశక్తి-సంగం : సంగం కావలి కాలువ వద్ద మంగళవారం ఆయకట్టు రైతులు ఆందోళన చేపట్టారు. రోజు మార్చి రోజు తమ పొలాలకు సాగునీరు అందించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కావలి కాలువ అధికారులు తమ మోటార్ల వద్ద లింకులు పీకేసి ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు తమకు జరిగిన ఒప్పందం ప్రకారం అధికారులు రోజు మార్చి రోజు తమకు కేటాయించిన సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కావలి కాలువ పరిధిలో ఉన్న సంగం భూములను అధికారులు కావలి కాలువ ఆయకట్టులో అధికారికంగా చేర్చాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అంగన్ వాడీ కార్యకర్తలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని తదితర సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఆత్మకూరు వెలుగు కార్యాలయానికి వచ్చిన సందర్భంలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు ఫిర్యాదు

ప్రజాశక్తి-అల్లూరు

శంభుని రెడ్డి ఎస్సి దొంగ సర్టిఫికెట్టు సంపాదించి స్థానిక రామకృష్ణ జూనియర్ కళాశాలలో దాదాపు 50 మంది విద్యార్థులు చదువుతున్నారని మంగళవారం తహశీల్దార్‌కు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సర్టిఫికెట్ల అమలు విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆపాలని, దళితులకు అన్యాయం చేయొద్దన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎల్లు సాల్మన్ రాజు, ప్రసాద్, శ్రీనివాసులు, అరగల రమణయ్య, మునుల నరేంద్ర, పొంగులూరి సుధాకర్, దానం మాల్యాద్రి, కలిసేటి వెంకటేష్, గంగపట్నం జీవన్ పాల్, బుట్టి అవినాష్, నేతగాని విజ్జి, కోపూరు సన్నీ, కాకి ఆదవి రాముడు తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌పి వెంకటరమణకు సత్కారం

ప్రజాశక్తి-కావలి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కావలి డిఎస్‌పి ఎం.వెంకట రమణకు ఉత్తమ సేవా అవార్డు రావడం ఎంతో సంతోష దగ్గ విషయమని "హ్యాపీ" స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆయనను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా, ఉపాధ్యక్షులు విజయ్.దేవరకొండ, జాయింట్ సెక్రెటరీ మారుబోయిన.నాగరాజు, సంస్థ సలహాదారులు చేవూరు. ప్రభయ్య, షేక్.చానాబాయ్(పూలమార్కెట్) సభ్యులు కుమ్మరిగుంట.అనిల్, లోక్‌అదాలత్ సభ్యులు ముడిగండ్ల.మాలకొండారెడ్డి తదితరులున్నారు.

తిరుపతయ్యకు సత్కారం

ప్రజాశక్తి-సీతారామపురం

మారంరెడ్డి పల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రామిశెట్టి తిరుపతయ్యను స్థానిక సొసైటీ కార్యాలయంలో చిన్ననాగంపల్లి సర్పంచ్ మునగల రామచంద్రారెడ్డి కలిశారు. రామిశెట్టి తిరుపతయ్యకు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వైసిపిలో అందరి నాయకులతో సత్సంబంధాలు మంచి పరిచయాలు కలిగిన వ్యక్తి రామిశెట్టి అని ఆయనకు సొసైటీ చైర్మన్ పదవి రావడం సంతోషమన్నారు. చిన్ననాంగంపల్లి పంచాయతీ పరిధిలోని రైతుల అభివృద్ధికి సొసైటీ తరఫున సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకుడు దుగ్గిరెడ్డి చిన్న కొండారెడ్డి, మాజీ వైసిపి మండల కన్వీనర్ పాణ్యం రమణయ్య, మాలకొండయ్య పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా వేళలు మార్పు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు చేయాలని మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో రైతు సంఘ నాయకులతో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సరఫరా చేస్తున్న విద్యుత్ వేళలను మార్పు చేయాలని డిమాండ్ చేశారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరిలో మోటార్ల ఆధారంగా రైతులు పంటలు సాగు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఒకవారం 8.30 గంటలకు, మరోవారం 9.30 గంటలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారని వర్షాభావ పరిస్థితుల కారణంగా నేల, బోరుబావుల్లో ఉన్న నీరు మధ్యాహ్న సమయానికే అడుగంటడంతో పంటలు నష్టం జరుగుతుందన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఒక వారం ఉదయం 6 మరోవారం ఉదయం 7 గంటలకు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ వేళల్లో మార్పులు చేసి రైతులను ఆదుకోవాలని తెలియజేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ రామిరెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని గౌరవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సర్పంచ్ దేవరపల్లి మహేంద్ర రాధిక దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు బయలుదేరిన ఎంఎల్‌ఎకు గ్రామస్తులు అడుగడుగున హారతులు పడుతూ పూలమాలలు వేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎవి మోహన్ రావు, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, మండల సచివాలయాల కన్వీనర్ శ్రీనివాసులు, గౌరవరం సచివాలయసిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆగ్రహం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఫిర్యాదు చేసిన బిఎల్ఒలపై చర్యలు తప్పవని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి సువర్ణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మొదటి విడత ఓటర్ల సర్వేప్రక్రియపై 8 మండలాల తహశీల్దార్, సూపర్వైజర్లు అన్ని రాజకీయ పార్టీ నాయకులతో రిటర్నింగ్ అధికారిణి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఎవరైనా ఫిర్యాదు చేస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని ఎవరైనా తప్పిదాలు చేసి ఉంటే ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు జాబితా అంతా ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండేలా నియోజకవర్గం వారీగా కూడా ఓటర్లు మార్పులు చేర్పులను చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. మండలంలో ప్రస్తుతం ఉన్న 36 పోలింగ్ కేంద్రాల్లో లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. 17 రెవెన్యూ గ్రామాలతో పాటు 12 సచివాలయాల్లోకి ప్రవేశించే ఓటర్లకి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త వహించాలన్నారు. మండల అధికారులతో పాటు అన్ని రాజకీయ పార్టీ నాయకులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలన్నారు మండలంలో మొదటి విడత సర్వే సరిగా చేయలేదని బిఎల్ఒలు ఇంటింటికి తిరగలేదని ఆమె దృష్టికి రాజకీయ పార్టీ నాయకులు తీసుకువచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ జగదీష్ బాబు, తహశీల్దార్లు, ఎన్నికల డిటిలు, రాజకీయ పార్టీల నాయకులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను ప్రక్రియ ఇప్పటివరకు 94 శాతం పూర్తిచేసినట్లు ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి తెలియజేశారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సూపర్వైజర్లు, పలు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. కొన్నిచోట్ల సూపర్వైజర్లు సహకరించడం లేదని తహశీల్దార్లు ఫిర్యాదు చేశారని మరోసారి అలాంటి ఫిర్యాదులు రాకుండా ఓటర్ల జాబితాలు పరిశీలన నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు ఎం.లక్ష్మీనరసింహ, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఎఒ సుభద్ర, వైసిపి నాయకులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలయ్య చౌదరి, బిఎస్‌పి నాయకులు నంద ఓబులేసు, కాంగ్రెస్ నాయకులు వన్నెం నాగరాజు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓట్ల జాబితాపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎన్.పెంచలయ్య సమీక్ష సమావేశాన్ని నిర్వహించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ ఉన్నాడా లేడా క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం, పంచాయతీ కార్యదర్శులు, సిసిలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : బిఎల్ఒలు చేస్తున్న ఓటర్ల ఇంటింటి సర్వే బేషుగ్గా ఉందని కోవూరు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్ఒ) ఎం.రాజా రమేష్. ప్రేమకుమార్ ప్రశంసించారు. మండలంలోని నార్తురాజుపాలెంలోని 8 పోలింగ్ స్టేషన్లను మంగళవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దారు రమాదేవి, డీటీ గున్నం. మల్లికార్జున, బిఎల్ఒలు ప్రియదర్శిని, ఎం.మల్లికార్జున తదితరులున్నారు.

మట్టి అక్రమ తరలింపు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ముదివర్తి పెన్నాతీర ప్రాంతాలలో సోమవారం రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. జెసిబిలతో మట్టిని తరలిస్తూ అతివేగంగా నడుపుతూ ఉండడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

డాకుమెంట్లు పోయినవి

ఎం.శ్రీ రామచంద్ర మూర్తి అను నాకు చెందిన జలదంకి గ్రామ సర్వేనెం.**1602,1603, 1613/1, 1614.** లలోని భూములకు సంబంధించిన **542/1990, 2373/2003** నెంబర్లు గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్‌లు పోయినవి. **తే18-08-2023ది.** జలదంకి నుండి కావలికి బస్సులో వస్తుండగా డాకుమెంట్లు పోయినవి. దొరికిన వారు నాకుచేర్చగలరు.

ఇట్లు
ఎం. శ్రీరామచంద్రమూర్తి,
సెల్ : **9110736689**

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి ఉదయగిరి వారి కోర్టులో

O.S. NO.60/2020

Canara Bank, Udayagiri Branch,
Rep by it's Branch Manager, Formerly Syndicate Bank and the same was merged with Canara Bank as per CG-DE-GSR. 155(E) dated 4-3-2020 ... వాది

Vs

1. **Gaddam Lakshmi Narasa Reddy**
And 3 others ... ప్రతివాదులు

NOTICE TO THE 1st DEFENDANT

D1-**Gaddam Lakshmi Narasa Reddy**, S/o. Late **Tirupathi Reddy,** Residing at Plot No.301, Vaishnavi Apartment, Block-A, Vengal Reddy Nagar, Near Swimming Pool of Radha krishna Mypadu Road, Near Bypass Road Bridge, Nellore City, S.P.S.R.Nellore Dist.,

మీ మీద వాది అయినటువంటి కెనరా బ్యాంకు,ఉదయగిరి బ్రాంచ్‌వారు తమకు రావాల్సిన బాకీ నిమిత్తమై పై కోర్టులో దావా వేసియున్నారు. సదరు కేసులో మీలో 1వ వారికి నోటీసు నిమిత్తమై **తే08-09-2023దిన** వాయిదా వేసియున్నారు. కావున **తే08-09-2023దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా కాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలున్న తెలుపుకోవలసినది. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

ఇట్లు
యక్కల అశోక్
షైక్ సుభాన్ బాషా
వాది తరపు న్యాయవాదులు
సెల్: **87907 05050**